www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2  సంచిక -109  శుక్రవారం 28 జూన్ 2024  ఎడిటర్ : మారేపల్లి అశోక్  పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఫిరాయింపులకు పునాది వేసిందే కేసీఆర్

ఎట్టకేలకు జీవన్‌రెడ్డి అంశంపై పెదవి విప్పిన రేవంత్‌రెడ్డి

జీవన్‌రెడ్డి మనస్తాపం చెందడంలో అర్థం ఉందన్న రేవంత్‌రెడ్డి

జీవన్‌రెడ్డి విషయంలో ఏదైనా జరిగితే బాగుండునని ఎదురుచూశారన్న రేవంత్

ఆయన గౌరవానికి భంగం కలగకుండా చూసుకుంటామని హామీ



2 లో

# విద్యుత్ కమిషన్ పై హైకోర్టులో కెసిఆర్ రిట్

## విచారణ వాయిదా



ప్రజావినికిడి,(హైదరాబాద్):
విద్యుత్ కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన విచారణ కమిషన్‌ను రద్దు చేయాలంటూ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ శుక్రవారానికి వాయిదా పడింది. విద్యుత్ కొనుగోళ్లపై తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌ను వేసింది. దీనిని రద్దు చేయాలని కేసీఆర్ కోర్టుకు వెళ్లారు.

విచారణ అనంతరం కేసీఆర్ తరఫు న్యాయవాది ఆదిత్య మీడియాతో మాట్లాడుతూ... విద్యుత్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. జస్టిస్ నర్సింహారెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి ఏకపక్షంగా వివరాలు వెల్లడించారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమన్నారు.
విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణాలపై వివరణ ఇవ్వాలని కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని... అయితే ఆయన లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ఉండటంతో కొంత గడువు కోరినట్లు చెప్పారు. నోటీసులకు సమాధానం ఇవ్వకముందే జస్టిస్ నర్సింహారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారన్నారు.
రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో తీవ్ర విద్యుత్ సమస్య ఉందన్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయం తర్వాతే విద్యుత్ కొనుగోళ్లు జరిగినట్లు చెప్పారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ జ్యుడీషియరీ సంస్థనే అన్నారు. దేశంలో ఎన్నో పవర్ ప్లాంట్లను భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్ల పద్ధతిలో నిర్మించారని... కానీ ఇక్కడ లోపాలు ఉన్నట్లు కమిషన్ చెబుతోందన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

# నిందితులకు కోర్టులో చుక్కెదురు

భుజంగరావు, ప్రణీత్ రావు, తిరుపతన్నలకు నాంపల్లి కోర్టులో చుక్కెదురు

పోలీసుల వాదనతో ఏకీభవించిన కోర్టు




ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులు భుజంగరావు, ప్రణీత్ రావు, తిరుపతన్నలకు నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. వారు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌లను కోర్టు కొట్టివేసింది. పోలీసుల వాదనతో న్యాయస్థానం ఏకీభవించింది. బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పును నేటికి వాయిదా వేసింది. తాము నిబంధనల మేరకు 90 రోజుల్లోనే ఛార్జిషీట్ దాఖలు చేశామని పోలీసులు కోర్టుకు తెలిపారు.

# ముఖ్యమంత్రి కావాలనే నా ఆకాంక్ష నెరవేరింది

కేసీఆర్‌ను గద్దె దించాలనే జీవిత లక్ష్యం నెరవేరిందన్న సీఎం

ఇక తన ముందు ఉన్నది... తెలంగాణ పునర్నిర్మాణమేనని వ్యాఖ్య

పీసీసీ పదవీ కాలం ముగిసిందన్న రేవంత్ రెడ్డి

ఎవరికి బాధ్యతలు అప్పగించినా కలిసి పని చేస్తానని స్పష్టీకరణ

తన హయాంలోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న సీఎం

ప్రజావినికిడి,(హైదరాబాద్):

కేసీఆర్‌ను గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం... అలాగే ముఖ్యమంత్రిని కావాలనే తన ఆకాంక్ష నెరవేరాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక తన ముందు ఉన్నది తెలంగాణ పునర్నిర్మాణం మాత్రమేనన్నారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తన పీసీసీ పదవీ కాలం ముగిసిందని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానన్నారు. అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏమీ లేదని వెల్లడించారు.
తన పదవీ కాలంలోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి పనితీరును కనబరిచామన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటింగ్ శాతం పెరిగిందని గుర్తు చేశారు.
తెలంగాణలో కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేశారని... అందుకే బీజేపీ బలం పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసమైందని విమర్శించారు.
బీఆర్ఎస్‌కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందన్నారు. తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీని లోక్ సభలో జీరో చేశామని... ఆ పార్టీని సున్నా చేయాలన్న తన కోరిక నెరవేరిందన్నారు.



# కొంతమంది వెళ్లిపోయినంత మాత్రాన వచ్చే నష్టమేమీ లేదు

తెలంగాణ సాధించిన ఘనత కంటే తనకు సీఎం పదవి పెద్ద విషయమేమీ కాదని వ్యాఖ్య

సాగునీరు, తాగునీరు, కరెంట్ వంటి ఎన్నో వసతులు కల్పించుకున్నామన్న కేసీఆర్

కాంగ్రెస్ ఇచ్చిన అలవిగాని హామీలను నమ్మి ప్రజలు అనూహ్యంగా మోసపోయారన్న కేసీఆర్

ఎర్రవెల్లి ప్రజావినికిడి:
:కొంతమంది వెళ్లిపోయినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ అన్నారు.



2 లో

# నీట్ పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షిస్తాం

ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంలో నీట్ లీకేజీపై స్పందన

పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టీకరణ

ఈ విషయంలో ప్రభుత్వం న్యాయమైన విచారణకు కట్టుబడి ఉందన్న రాష్ట్రపతి

పరీక్షల ప్రక్రియను మరింత సమర్థంగా నిర్వహిస్తామని వెల్లడి



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఫిరాయింపులకు పునాది వేసిందే కేసీఆర్

ప్రజావినికిడి,(హైదరాబాద్):
కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎట్టకేలకు పెదవి విప్పారు. డాక్టర్ సంజయ్‌కుమార్‌ను పార్టీలో చేర్చున్న తర్వాత జరిగిన పరిణామాలు, జీవన్‌రెడ్డి అలక వంటి విషయాలపై మీడియా సమావేశంలో మాట్లాడారు.
ఈ విషయంలో జీవన్‌రెడ్డి మనస్తాపానికి గురైన విషయం వాస్తవమేనని, తమవైపు నుంచి ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని రేవంత్ చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించారని తెలిపారు. జీవన్‌రెడ్డి అనుభవం, పార్టీపై ఆయనకున్న కమిట్‌మెంట్‌ను గుర్తించిన అధిష్ఠానం, ఆయన గౌరవానికి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని చెప్పారు.
జీవన్‌రెడ్డ తన అనుభవాన్ని ఉపయోగించి ఇకపై రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని పేర్కొన్నారు. జీవన్‌రెడ్డి విషయంలో గోతికాడి నక్కలు కొన్ని ప్రభుత్వానికి, పార్టీకి ఏదైనా జరిగితే బాగుండునని ఎదురుచూశాయని విమర్శించారు. ఒంటె పెదాలకు నక్కలు ఆశపడినట్టు గుంటనక్కలు పాపం బాగా ఎదురుచూశాయని ఎద్దేవా చేశారు. అయితే, జీవన్‌రెడ్డి వారికి అవకాశం ఇవ్వలేదని చెప్పారు. జీవన్‌రెడ్డి, ఆయన అనుచరులు, కార్యకర్తలు, సహచరులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫాంహౌస్‌లో పడుకోవడానికి నేను కేసీఆర్‌ను కానుమంత్రి పదవుల విస్తరణ, కొన్ని శాఖలకు మంత్రులు లేరన్న విలేకరుల ప్రశ్నకు రేవంత్ బదులిస్తూ.. ఏ శాఖా ఖాళీగా లేదన్నారు. విద్యాశాఖకు తానే ఫుల్‌టైం మినిస్టర్‌నని చెప్పుకొచ్చారు. ఫాంహౌస్‌లో పడుకుని పాలించేందుకు తాను కేసీఆర్‌ను కానని ఎద్దేవా చేశారు. రాజకీయ పార్టీలు



నిర్వహించే పేపర్లు, టీవీ చానళ్లు వారి ప్రయోజనాల కోసం తప్పుడు వార్తలు రాస్తాయని, వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు.

### నెల రోజులపాటు మంత్రులే లేకున్నా ఎవరూ ప్రశ్నించలేదు

కేసీఆర 2019లో ముఖ్యమంత్రి అయ్యాక నెల రోజులపాటు రాష్ట్రానికి మంత్రులే లేరని, ఆ రోజు ఎందుకిలా? అని ఒక్కరు కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. రాజకీయ పార్టీల పేపర్లు, టీవీ చానళ్లలో పడి ఎవరూ కొట్టుకుపోవద్దని, రాష్ట్ర పాలనను, శాఖలను ఇతర రాష్ట్రాలో పోల్చి చూసి చెప్పాలని కోరారు.

### మాలాగా ఎవరన్నా కలిశారా?

తాము అధికారం చేపట్టాక కేంద్రంలోని మంత్రులను కలిసినట్టు ఏ రాష్ట్రం వారైనా కలిశారా? కనీసం బీజేపీ పాలిత రాష్ట్రాల మంత్రులు, సీఎంలు అయినా కలిశారా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఎక్కినమెట్టు ఎక్కకుండా కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఏకకాలంలో రూ. 31 వేల కోట్ల రుణమాఫీకి నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు.

బీఆర్ఎస్ కూడా ఫిర్యాదు చేయలేకపోయింది తాము అధికారంలోకి వచ్చాక జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో చిన్న ఘటన కూడా జరగలేదని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. అదే పొరుగు రాష్ట్రం ఏపీలో ఎన్నికల తర్వాత 40, 50 మంది అధికారులను తొలగించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. చివరికు బీఆర్ఎస్ కూడా తమపై ఫిర్యాదు చేయలేకపోయిందని పేర్కొన్నారు. పాలనను సమర్థంగా నిర్వహించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక అన్ని మతాల పండుగలు బ్రహ్మాండంగా జరిగాయని, మతపరమైన ఘటన ఎక్కడా చిన్నది కూడా జరగలేదని గుర్తు చేశారు. అంతేకాదు, ఒక్క రాజకీయ ప్రేరేపిత కేసు కూడా పెట్టలేదని పేర్కొన్నారు. దీనిని బట్టి పాలన బాగున్నట్టా? బాగా లేనట్టా? అన్నది చెప్పాలని ప్రశ్నించారు.

### సిగ్గు వదిలేసిన కేసీఆర్‌కు మతికూడా పోయింది

ఫిరాయింపుల విషయంలో గగ్గోలు పెడుతున్న కేసీఆర్ సిగ్గు వదిలేయడంతోపాటు ఆయనకు మతి కూడా పోయిందని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఫిరాయింపులకు పునాదులు వేసింది ఎవరని ప్రశ్నించారు. 61 మంది ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను లాగేసుకున్న కేసీఆర్ ఇప్పుడు వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్టు ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పాపాలకు కేసీఆర్ తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు వెళ్ల ముక్కు మూడు అంగుళాలు అరిగిపోయేట్టు నేలకు రాయాలని డిమాండ్ చేశారు.

### ప్రభుత్వం పడిపోతుందని ప్రచారం చేసింది వీళ్లు కాదా?

ప్రజలు ఎన్నుకున్న తమ ప్రభుత్వం పడిపోతుందని, వంద రోజులు కూడా ఉండదని ప్రచారం చేసింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. దీనికి కేటీఆర్, హరీశ్ వంతపాడారని మండిపడ్డారు. ప్రజలు ఎన్నకున్న ప్రభుత్వం పడిపోతుందని రోడ్లమీదకు వచ్చి రంకెలేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు. చేతబడి చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్న వాడిని చూస్తూ కూర్చొంటామా? చెట్టుకు కట్టేసి బడిత పూజ చేయమా? అని ప్రశ్నించారు. 17 లోక్‌సభ సీట్లలోనూ ఓడిపోయి, 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయి, 14 చోట్ల మూడో స్థానంలో నిలిచాక కూడా కేసీఆర్‌కు కనువిప్పు కలగలేదని దుమ్మెత్తి పోశారు. తమకు ఓట్లేయకపోవడం ప్రజల తప్పు అన్నట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో 37.5 శాతం సీట్లు బీఆర్ఎస్‌కు వస్తే లోక్‌సభ ఎన్నికల్లో 16 శాతానికి పడిపోయాయని అన్నారు.

### కేటీఆర్ నియోజకవర్గంలో బీజేపీకి ఫస్ట్ ప్లేస్

లోక్‌సభ ఎన్నికల్లో కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో ఎక్కడైనా బీజేపీకి ఫస్ట్ ప్లేస్ వస్తుందా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దీనిని బట్టి కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఆ రెండు పార్టీలు ఎంతగా కలిసి పనిచేశాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. సిద్దిపేటలో బీజేపీ, బీఆర్ఎస్‌కు సమానంగా ఓట్లు వచ్చాయని, బీఆర్ఎస్ కంచుకోట మెదక్‌లో ఆ పార్టీకి థర్డ్ ప్లేస్ వచ్చిందని, కాబట్టి కేసీఆర్‌కు ఇకనైనా కనువిప్పు కలిగితే మంచిదని హితవు పలికారు. మొన్నటి వరకు ఎమ్మెల్యేలను గేట్లు కూడా తాకనియ్యని కేసీఆర్.. ఇప్పుడు ఇంటికి పిలిచి భోజనాలు పెట్టే స్థితికి వచ్చారని ఎద్దేవా చేశారు. తలుపులు మూసి కాళ్లు పట్టుకుంటున్నారో, కడుపులో తలకాయ పెడుతున్నారో తనకు తెలియదని సెటైర్ వేశారు.

---

## కొంతమంది వెళ్లిపోయినంత మాత్రాన
# వచ్చే నష్టమేమీ లేదు

ప్రజావినికిడి,(హైదరాబాద్):
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది అన్నారు. తెలంగాణ సాధించిన ఘనత కంటే తనకు ముఖ్యమంత్రి పదవి పెద్ద విషయమేమీ కాదన్నారు. తెలంగాణ సాధించేనాటికి సమైక్యపాలనలో మనది దిక్కు మొక్కులేని పరిస్థితి అన్నారు. సాగునీరు, తాగునీరు, కరెంట్ వంటి ఎన్నో వసతులు కల్పించుకున్నామన్నారు. కానీ ఇలాంటి కీలక సమయంలో వచ్చిన ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. కానీ పదేళ్ల తక్కువ కాలంలోనే తెలంగాణలో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నామన్నారు. కొన్నిసార్లు ఇలాంటి తమాషాలు జరుగుతుంటాయని... చరిత్రలోకి వెళ్తే అంతా అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవిగాని హామీలను నమ్మి ప్రజలు అనూహ్యంగా మోసపోయారని వ్యాఖ్యానించారు. పాలిచ్చే బర్రెను వదిలి ప్రజలు దున్నపోతును తెచ్చుకున్నట్లయిందన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలు కూడా బాధపడుతున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన అనేక పథకాలు తమకు అందడం లేదని ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి దరికి తెచ్చిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో దారి తప్పిందని మండిపడ్డారు. అయినప్పటికీ ఆందోళన అవసరం



లేదన్నారు. బీఆర్ఎస్‌ను తిరిగి గద్దె మీద కూర్చుండబెట్టే రోజు త్వరలో మళ్లీ వస్తుందని జోస్యం చెప్పారు. తెలంగాణ కోసం సాగిన మన పాతికేళ్ల సుదీర్ఘ ప్రయాణం ఆగలేదు... అయిపోలేదని వ్యాఖ్యానించారు. నాడు ఎన్టీఆర్‌ను ప్రజలు ఎలాగైతే తిరిగి గద్దె మీద కూర్చోబెట్టారో... అంతకంటే గొప్పగా బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరిగి ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన రోజురోజుకు దిగజారుతోందన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన... కాంగ్రెస్ నిచ్చెన మెట్లు ఎక్కడం మానివేసి... మొదటి దశలోనే మెట్లు దిగజార్చుకుంటూ నడుస్తోందని విమర్శించారు. మన పార్టీ నాయకులను తయారు చేస్తుందని... కొంతమంది నాయకులు వెళ్లినంత మాత్రాన వచ్చే నష్టమేమీ లేదన్నారు. పార్టీకి బుల్లెట్ల వంటి కార్యకర్తలు ఉన్నారన్నారు. అలాంటి వారిని నాయకులుగా తీర్చుదిద్దుకుంటామన్నారు. పార్టీ బీ ఫామ్ ఇచ్చి అవకాశమిస్తే ఎవరైనా సిపాయిలుగా తయారవుతారన్నారు. ప్రజల్లో చైతన్యం వచ్చి తమకు కాంగ్రెస్ ద్వారా జరిగిన మోసాన్ని గుర్తించి తిరిగి బీఆర్ఎస్‌ను ఆదరించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఓపికతో ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని... పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.

## నీట్ పేపర్ లీకేజీ నిందితులను
# కఠినంగా శిక్షిస్తాం

జూన్ 27 ప్రజావినికిడి:
నీట్ పేపర్ లీకేజీ అంశం దేశవ్యాప్తంగా ఎంతటి కలకలం సృష్టించిందో తెలిసిందే. ఈ అంశంపై పార్లమెంట్‌లో ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన సమయంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పందించారు. నీట్ పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షిస్తామని అన్నారు. అలాగే ప్రభుత్వం న్యాయమైన విచారణకు కట్టుబడి ఉందని తెలిపారు. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్షల ప్రక్రియను మరింత సమర్థంగా నిర్వహిస్తామని తెలిపారు. "ఇటీవలి అవకతవకలు, పేపర్ లీక్‌లను దృష్టిలో పెట్టుకుని పరీక్షా విధానాన్ని మెరుగుపరచడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది" అని ముర్ము చెప్పారు. ఇలాంటి సంఘటనలు (ప్రశ్న పత్రాలు లీక్) చాలా రాష్ట్రాల్లో జరిగాయని చెప్పిన రాష్ట్రపతి.. రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ద్రౌపదీ ముర్ము అన్నారు.
ఇదిలావుంచితే, నీట్ పరీక్షలో రికార్డు స్థాయిలో 67 మందికి 720 మార్కులు రావడం, అందులోనూ ఒకే కోచింగ్ సెంటర్ నుంచి ఆరుగురికి ఇలా భారీగా మార్కులు స్కోర్ కావడంతో నీట్ పరీక్షపై లీకేజీ అనుమానాలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత విచారణలో ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని తేలింది. 'సాల్వర్ గ్యాంగ్‌లు'గా పిలిచే క్రిమినల్ గ్యాంగ్‌లు ఇలా పేపర్ లీకేజీకి పాల్పడినట్లు తెలిసింది.



దీంతో వారిని విచారించే బాధ్యతను ప్రభుత్వం సీబీఐకి అప్పగించింది.
సీబీఐ విచారణలో భాగంగా ఇప్పటివరకు బీహార్, ఢిల్లీ, మహారాష్ట్ర నుండి పలువురిని అరెస్టు చేశారు. బీహార్ నుండి అరెస్టయిన నలుగురిలో అనురాగ్ యాదవ్, అతని స్నేహితులు పరీక్షకు 24 గంటల ముందు ప్రశ్నపత్రం కాపీలు అందుకున్నట్లు అంగీకరించారు. రాజస్థాన్‌లోని కోటాలోని కోచింగ్ సెంటర్‌లో ప్రిపేర్ అవుతున్న యాదవ్.. తన మామ సాయంతో ప్రశ్న పత్రం పొందినట్లు తెలిపాడు.
అరెస్టయిన వారిలో బీహార్‌కు చెందిన సనీవ్ ముఖియాను పోలీసులు ప్రధాన సూత్రధారుడిగా భావిస్తున్నారు. కాగా, మే 5న జరిగిన నీట్ పరీక్షకు దేశవ్యాప్తంగా దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక నీట్ వివాదం చెలరేగడంతో ప్రభుత్వం యూజీసీ-నెట్ పరీక్ష ఫలితాలను రద్దు చేసిన విషయం తెలిసిందే.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం · తెలుగు దినపత్రిక
శుక్రవారం 28 జూన్ 2024

# ఇకనైనా విధ్వంసం ఆపండి..

- దేవాలయాన్ని నేల మట్టం చేశారు.. ➤ ప్రకృతితో పెట్టుకుంటే నాశనమే..
- సహజ సంపదను నాశనం చేసే హక్కు ఎవరిచ్చారు..?
- ఇప్పటికీ తగిన మూల్యం చెల్లించుకున్నారు.. ఇంకా చెల్లించుకుంటారు..!
- బిజెపి కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఆగ్రహం..
- షాద్ నగర్ మున్సిపాలిటీ పట్టణ శివారులోని చౌడమ్మ యాడి గుట్టపై విధ్వంసాలు సృష్టించొద్దు..
- అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా చట్టరీత్య చర్య తీసుకోవాలని డిమాండ్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
వ్యాపార స్వప్రయోజనాల కోసం ప్రకృతిని తొలిచి, దేవాలయాన్ని కూల్చి సాధించేది ఏమీ ఉండదని "వినాశకాలే విపరీత బుద్ధి" అని వెంటనే చూడమ్మ యాడి దేవాలయ భూములను పరిరక్షించాలని భారతీయ జనతా పార్టీ షాద్న నగర్ మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో చౌడమ్మయడి గుడీ సందర్శనలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబాయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఫుల్ బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్యే "బక్కని నరసింహులు" తదితర భారతీయ జనతా పార్టీ శ్రేణులు కలిసి చౌడమ్మ యాడి,దేవాలయ స్థలాలను, గుట్ట విధ్వంసాలను గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంత చారిత్రాత్మకమైన పురాతమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఇక్కడ ఉండేదని చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయం పక్కన ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్ర స్థలం ఉండేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గతంలో ఈ వ్యవహారంపై ఇక్కడ వెంచర్ నిర్మిస్తున్న నేపథ్యంలో నిర్వాహకులు దేవాలయాన్ని



నేలమట్టం చేశారని, ప్రకృతి సహజ సంపద అయిన గుట్టలను తొలిచి ప్రకృతి సహజ సంపదను నాశనం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారం పై గతంలోనే అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వాళ్లు గుట్టలను ధ్వంసం చేసేందుకు అనుమతి ఎలా ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ అనుమతులు ఇచ్చిన అధికారులపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమాజంలో దైవానికి మాత్రమే అందరూ భయపడతారని కానీ ఆ దైవాన్ని కూడా నేలమట్టం చేసి బాగుపడరని అన్నారు. దేవాలయాన్ని ఇక్కడ చారిత్రాత్మక ప్రకృతి సంపదలు నాశనం చేసిన వారికి తప్పకుండా దీని ఫలితం అనుభవిస్తారని ఇప్పటికే అనుభవిస్తున్నారని పరోక్షంగా విమర్శలు గుప్పించారు.గతంలో ఎన్నికలకు ముందు ఎన్నో ఆందోళనలు చేశామని కానీ వీరి ప్రవర్తనలో మార్పు రాలేదని ఇప్పుడు మళ్లీ నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల మధ్య పేలుళ్లతో స్థానిక ప్రజలను కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.చౌడమ్మ యాడి దేవాలయ స్థలాలను ప్రకృతి సహజ సంపదను, ధర్మాన్ని కాపాడేందుకు భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా ముందుంటుందని అన్నారు. చౌడమ్మ యాడి స్థలాల కాపాడేందుకు బిజెపి సంసిద్ధంగా ఉందని ఇందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని అనవసరంగా తమపై అబాండాలు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఇక్కడ సహజ సంపదను నాశనం చేయకుండా వెంటనే బ్లాస్టింగ్లు ఆపివేయాలని లేకపోతే అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మరో నేత అందే బాబయ్య మాట్లాడుతూ,
ఈ ప్రాంతం ఆధ్యాత్మిక మయమైన ప్రదేశమని ఇక్కడ చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామితో పాటు గిరిజనుల ప్రత్యక్ష దైవం యాడి మాత ఉంటుందని అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి పురాతన దేవాలయం ఉండేదని తెలిపారు. అయితే వెంచర్ నిర్వాహకులు ఈ ఆలయాన్ని నీలమట్టం చేశారని ఇది బాధాకరమైన విషయమని అందే బాబయ్య అన్నారు. పురాతన ఆలయాలు సహజ సంపద నాశనం చేసే అధికారం వీరికి ఎవరిచ్చారని ప్రశ్నించారు.ఉన్నత అధికారులు స్పందించి వెంటనే ఈ ప్రాంతంపై దృష్టి సారించాలని ఇక్కడ జరుగుతున్న అక్రమ పనులను ఆపివేయాలని డిమాండ్ చేశారు.ఈ
కార్యక్రమంలో వంశీకృష్ణ,వెంకటేశ్వర్ రెడ్డి %వఇ% ఎంపీపీ,చెట్ల వెంకటేష్,మఠం రిషికేష్,హరీష్ ముదిరాజ్,పట్టణ అధ్యక్షుడు కొరమోని హరి భూషణ్ పటేల్, ఉపాధ్యక్షులు మల్చలం రాము.మంగ విజయ్.బాల్ రెడ్డి,కిరణ్ కుమార్,క్యామా మహేష్,బోయ శంకర్,సుబ్బు,అందెల సందీప్ యాదవ్, ప్యాట వంశీ,సురేష్, రాజు,బాలారెడ్డి, కమ్మదనం శ్రీకాంత్ యాదవ్ శ్రీనివాస చారి,కాసోజు శివ, మధు తదితరులు,బిజెపి హిందూ వాహిని ఇతర విభాగాల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రంగారెడ్డిలో కీచక కానిస్టేబుల్..
## బాలికపై అత్యాచారం..

### ప్రేమ పేరుతో బాలికను అత్యాచారం చేసిన కానిస్టేబుల్..



**ప్రజావినికిడి,(రాజేంద్రనగర్) జూన్ 27:**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ప్రేమ పేరుతో బాలికను అత్యాచారం చేసిన కానిస్టేబుల్ ను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడి మీద పొక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. గురువారం మధ్యాహ్నం కేసు వివరాలను ఏసీపీ శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ నాగేంద్రబాబు తో కలిసి మీడియాకు వెల్లడించారు.2020 బ్యాచ్ కి చెందిన ప్రదీప్ గతంలో పేట్ బషీర్ బాగ్ పోలీస్ స్టేషన్ లో పని చేశాడు.ప్రస్తుతం ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నాడు. అతడు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు.అతడు సమీపంలో ఉండే చర్చికి వెళ్లే క్రమంలో ఓ బాలిక పరిచయమైంది. క్రమంగా ఆమెను అతడు లోబరుచుకున్నాడు. వివాహం చేసుకుంటానని మాయ మాటలు చెప్పాడు. అనంతరం వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు.గతేడాది ప్రదీప్ మరో వివాహం చేసుకున్నాడు. బుధవారం బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్టు చేశారు.పొక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎసిపి శ్రీనివాస్ వెల్లడించారు. పూర్తిస్థాయిలో విచారణ అనంతరం ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

## కల్పవృక్ష నారసింహస్వామి వారిని దర్శించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న...

### కోరిన కోర్కెలు తీరుస్తున్న కల్పవృక్షనారసింహుడు





**ప్రజావినికిడి,(భద్రాచలం):జూన్ 27:** భద్రాచలంలో కొలువైన కోరిన కోరికలు తీర్చే కల్పవృక్ష నరసింహ సాలగ్రామమూర్తిని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది.ఆశఎమ్మెల్సీ ఎన్నికల ముందు మల్లన్న విజయం సాధించాలని వారి అనుచరులు కల్పవృక్ష నారసింహునికి ముడుపులు కట్టడం జరిగినది.ఎమ్మెల్సీ గా గెలిచిన తరువాత నేడు భద్రాచలం వచ్చిన మల్లన్న స్వామివారిని దర్శించి ముడుపులు కట్టి మొక్కలు చెల్లించుకోవడం జరిగినది.ఈ సందర్బంగా మాట్లాడుతూ,రాష్ట్రం లో ప్రతి ఒక్కరూ బాగుండాలని, వర్షాలు సమృద్ధి గా కురిసి మంచి పంటలు పండాలని విద్య,వైద్యం వ్యవసాయ వ్యాపార రంగాలలో రాష్ట్రం ముందుకు సాగాలని స్వామి వారికి ముడుపు కట్టానని అన్నారు,ఆశ్రమం నిర్వాహకులు మల్లన్నకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందించడం జరిగినది.వారితో పాటు వారి అనుచరులు సైతం స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది.

## షాద్ నగర్ నూతన మహిళా ఎస్సైగా సుశీల..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణ మహిళా నూతన ఎస్సైగా సుశీల భాద్యతలు స్వీకరించారు. గురువారం ఆమె విధుల్లో చేరారు.సనత్ నగర్ నుంచి బదిలీపై వచ్చారు.


## పేలుళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..

### షాద్ నగర్ ఏసిపి రంగస్వామి..
### వెంచర్లో బ్లాస్టింగ్ సంఘటనపై ఏసీపీని కలిసిన టిడిపి,బిజెపి నేతలు..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ పట్టణ శివారులోని సిరిసంపద టౌన్షిప్ ప్రాంతంలో వెంచర్ ఏర్పాటు కోసం చేస్తున్న పనుల నిమిత్తం జరుగుతున్న బ్లాస్టింగ్ శబ్దాల వల్ల స్థానిక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అదేవిధంగా అక్కడ ఆధ్యాత్మిక చిహ్నాలను రూపుమాపుతున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తదితరులు పోలీసు అధికారికి ఫిర్యాదు చేశారు.గురువారం స్థానిక ఏసిపి రంగస్వామిని పలువురు నాయకులు కలుసుకొని వెంచర్ పనుల నిర్వాకంపై కలిసి వినతి పత్రం సమర్పించారు. జనావాసాల మధ్య నిత్యం రణ గొణ ధ్వనులతో శబ్ద కాలుష్యం మరియు ఇళ్లలో వస్తున్న పగుళ్లు, బాలాజీ టౌన్షిప్ కాలనీలో రాళ్లుపడుతున్న సంఘటనలను ఏసీబీ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా వెంచర్ అక్రమాలపై కూడా ఈ సందర్భంగా ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఏసీబీ రంగస్వామి వారితో మాట్లాడుతూ బ్లాస్టింగ్ విషయంలో ఏమైనా ఆక్షపనలు ఉంటే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించినట్టు చెప్పారు. అదేవిధంగా ఈనెల 30 వరకు బ్లాస్టింగ్ కోసం అనుమతులు ఉన్నాయని తదుపరి ఇచ్చే అనుమతి విషయంలో ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఏసిపి పేర్కొన్నారు.

## ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను పునరుద్ధరించాలి..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
పేదలు అమాయక ప్రజల భూములను పరిరక్షించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హయాంలో తీసుకువచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ కోరారు.ఈ మేరకు గురువారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈమెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపించారు అనంతరం సైదాబాద్ డివిజన్ కళ్యాణ్ నగర్ లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు 1982లో తీసుకురాబడిన ల్యాండ్ గ్రాఫింగ్ యాక్ట్ వలన ఎంతోమంది అమాయక ప్రజల భూములు సంరక్షించబడ్డాయని అన్నారు.పేదల భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడ్డాయని వివరించారు.అయితే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 2016 లో ఈ యాక్ట్ ను చట్ట వ్యతిరేకంగా కేవలం ఒక జీవోతో రద్దు చేసిందని విమర్శించారు.దాంతో అప్పటినుండి పలుకుబడి గల ఆక్రమణదారులు మరల అమాయక ప్రజల భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు.దాంతో భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల్లో లక్షలాది కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు.ప్రజల పక్షాన నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ల్యాండ్ క్రాపింగ్ యాత్రను పునరుద్ధరించి అమాయక ప్రజలకు అండగా నిలవాలని రాపోలు భాస్కర్ కోరారు.

## వలస కార్మికులకు లేబర్ కార్డులను జారీ చేయాలి..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ లేబర్ బోర్డ్ సెక్రటరీ గంగాధర్ ని కలిసి పలు కార్మిక సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా,బీహార్ ల నుండి వచ్చిన వలస కార్మికులకు లేబర్ కార్డుల జారీ చేయాలని కోరగా ఈ విషయమై లేబర్ బోర్డ్ సెక్రటరీ గారు సానుకూలంగా స్పందించి ఏ రాష్ట్రం వారైనా వారి వారి సొంత గుర్తింపు ఆధార్ కార్డులతో లేబర్ కార్డులను పొందవచ్చు అని అన్నారు.పెండింగ్ లోఉన్న క్లెయిమ్స్ ను బాధితులకు అందే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు బ్యాగరి అనంతయ్య గారు ఉపాధ్యక్షులు నల్ల నర్సింగ్ రావు జాయింట్ సెక్రటరీలు పగడాలదేవయ్య , పంగా కిషన్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు, గార సతీష్, పప్పుల లక్ష్మీనారాయణ,కార్య వర్గ సభ్యులు బుచ్చయ్య,కృపారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యాయత్నం ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

## చౌదర్ గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్... నిజమని తెలితే తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలి.



కటికల రాజ్ కుమార్
మాజీ సర్పంచ్ చౌదర్ గూడ..

ప్రజావినికిడి,(శంషాబాద్):
తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్ గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం శంషాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఒక యువరైతు అతని కుటుంబ సభ్యులు ఆత్మహత్యాయత్నం చేయడానికి ప్రయత్నించడం దురదృష్టకరమని అన్నారు. యువరైతు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేస్తుంటే తహసిల్దార్ బయటకు వచ్చి ఆ రైతు కుటుంబానికి భరోసా కల్పించకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఒకవేళ ఆ రైతు నిప్పంటించుకొని ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి దిక్కు ఎవరని ప్రశ్నించారు. నిన్న శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయం వద్ద శంకరాపురం గ్రామానికి చెందిన చెన్నకేశి కమలమ్మ- లక్ష్మయ్య దంపతులకు సంబంధించి ఘాన్సీమియా గూడ రెవెన్యూలో ఉన్న భూమి ధరణి రికార్డుల నుంచి తొలగించారని ఆ భూమిని తిరిగి ధరణిలో చేర్చాలని నిరసన తెలిపారని ఈ విషయంలో తహసిల్దార్ స్పందించకపోవడం వల్ల సమస్య వచ్చిందని మిస్సింగ్ నెంబర్ కోసం సంబంధిత అధికారుల చుట్టూ తొమ్మిది నెలలుగా తిరుగుతున్నారని తెలిపారు. అయితే స్థానిక తహసీల్దార్ ఈ విషయంలో పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కోట్ల రూపాయల విలువైన భూములు తమకు దక్కవేమో నన్న ఆవేదనతో అతను అతని కుటుంబ సభ్యులు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆత్మహత్య ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. మిస్సింగ్ భూమి ధరణిలో చేర్చాలని పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న కుటుంబానికి అసలు విషయాన్ని చెప్పి వాళ్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత తహసిల్దార్ కు లేదా ఆ పని అధికారిగా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో ఎవరి ప్రమేయం ఎంత అనే దానిపై సమగ్ర విచారణ జరిపించాలని విచారణలో తహసిల్దార్ పొరపాటు ఏమైనా ఉంటే వెంటనే విధుల నుంచి తప్పించాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మండల మేజిస్ట్రేట్ విధులు నిర్వహిస్తున్న ఆమె శంషాబాద్ కు వచ్చినప్పటి నుంచి అనేక ఆరోపణలు వస్తున్నాయన్నారు. రైతు ఆత్మహత్యాయత్నాన్ని చిన్న విషయం గా పరిగణించకుండా జిల్లా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. దానికి బాధిత కుటుంబానికి అన్యాయం జరిగితే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

## :ఎమ్మెల్యే కేపీ.వివేకానంద..

సారెగూడెంలోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్..





ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సారెగూడెంలోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవ బోనాల పండుగ జాతరలో ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్,సాయి యాదవ్,బౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దుల బాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు శ్రీశైలం, వీరాస్వామి,నాగార్జున, రామ్ బాబు,పాక్స్ డైరెక్టర్లు వెంకటేష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మచ్చేందర్, అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ వరంగల్ పర్యటన వాయిదా

**హైదరాబాద్ ప్రజావినికిడి:** సిఎం రేవంత్‌రెడి వరంగల్ పర్యటన వాయిదా పడింది. తొలుత శు క్రవారమే ఆయన పర్యట న ఖరారైన ప్పటికీ దానిని వాయిదా వేసుకున్నారు. ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలతో పిసిసి చీఫ్ ఎంపికపై చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో శుక్ర వారం కూడా ఆయన అక్కడే ఉండాల్సి వచ్చింది. మరో వైపు వరం గల్ పర్యటనలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు, అండర్ గ్రౌండ్ సిస్టం, ఔటర్ రింగ్ రోడ్డు, మామునూరు ఎయిర్‌పోర్టు తదితర అభివృద్ధి పనులపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించాలని భావించారు.

# ఓమ్నీ వ్యాన్ నడుపుతూ.. గ్రామాలను సందర్శించిన కేసీఆర్..



**జూన్ 27 ప్రజావినికిడి:**
బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఓమ్నీ వ్యాన్ నడిపిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేసీఆర్ ఓమ్నీ వ్యాన్ నడుపుతూ ఎర్రవల్లి పొరుగు గ్రామాలను సందర్శించారు. రోడ్లపై కనబడిన వారిని కేసీఆర్ ఆప్యాయంగా పలుకరిస్తూ తన వాహనాన్ని ముందుకు పోనిచ్చారు. కేసీఆర్ పలుకరింపుతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఓమ్నీ వ్యాన్ స్టీరింగ్‌ను తన చేతుల్లోకి తీసుకుని కేసీఆర్ డ్రైవింగ్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల్లోకి నెట్టే యత్నం: కెటిఆర్





హైదరాబాద్ ప్రజావినికిడి:
లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల్లో నెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యత్నిస్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. సింగరేణి పరిధిలోని మాజీ ఎంఎల్ఎలు, సింగరేణి ప్రాంత నాయకులు, పార్టీ సీనియర్ నేతలు, బొగ్గు, గని కార్మిక సంఘం నేతలతో తెలంగాణ భవన్‌లో కెటిఆర్ గురువారం సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. సింగరేణిని ప్రైవేటీకరిం చేందుకే తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని వెల్లడించారు. కేంద్రంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కుమ్మక్కై బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తు న్నారన్నారు. లాభసాటిగా ఉన్న సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఆ తర్వాత సింగరేణి నష్టాల్లో ఉందంటూ పెట్టుబడుల ఉపసంహరణ కోసం సిద్ధం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బిజెపిలు కుమ్మక్కై నవ్వుకుంటూ సింగరేణి గనులను అమ్మకానికి పెట్టినట్లు ప్రతి సింగరేణి కార్మికుని అర్థమవుతోందని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వ రంగ సంస్థలతో ఉద్యమ కాలం నుంచే పనిచేస్తున్నారన్నారు. సకల జనుల సమ్మె సమయంలో సింగరేణి ప్రాధాన్యతను దేశం గుర్తించిందని తెలిపారు. సమ్మె కాలంలో ఐదు దక్షిణాది రాష్ట్రాలు అతలాకుతలమైనాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు గొప్పగా పనిచేయని వెల్లడించారు. ప్రభుత్వరంగ సంస్థల బలోపేతం అనేది మన పార్టీ విధానమన్నారు. ఉద్యమ కాలం నుంచి, ఆ తర్వాత ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా ఇదే మా విధానమని, అందుకే ప్రైవేటు కంపెనీలు ఎంత ఒత్తిడి తెచ్చిన పక్కకు పెట్టి, రైతు బీమాను ఎల్‌ఐసికి ఇచ్చామని, విద్యుత్ ప్రాజెక్టులను కట్టే బాధ్యతలను బిహెచ్‌ఇఎల్‌కి అప్పగించామని కెటిఆర్ గుర్తు చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్లపాటు సింగరేణి సంస్థ అభివృద్ధి, విస్తరణ కోసం పనిచేశామో ప్రతీ సింగరేణి కార్మికునికి అవగాహన ఉందన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నన్ని రోజులు తొమ్మిది సంవత్సరాలకు పైగా తెలంగాణ బొగ్గు గనులను వేలం వేయకుండా ఆపగలిగారని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రెండు బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు కేటాయించినప్పటికీ తట్టెడు తెలంగాణ బొగ్గును ఎత్తకుండా విజయవంతంగా అడ్డకున్నామని కెటిఆర్ గుర్తు చేశారు. కానీ ప్రభుత్వంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి రెండు వారాలు కాకముందే బిజెపి ఎంపిలు ఆ పార్టీ నాయకత్వం కలిసి తెలంగాణ బొగ్గు గనులను వేలంకు పెట్టాయి. తెలంగాణ గొంతుక పార్లమెంట్‌లో లేదన్న భ్రమతోనే కాంగ్రెస్, బిజెపిలు ఈ కుటిల ప్రయత్నం చేస్తున్నాయన్నారు. కానీ సింగరేణి కోసం ఆది నుంచి పోరాటం చేసి సింగరేణిని బలోపేతం చేసిందే బిఆర్ఎస్ అని అన్నారు. సింగరేణి కష్టాల్లో ఉంటే కార్మికులకు బిఆర్ఎస్ అండగా ఉంటుం దన్న విషయం మర్చిపోతున్నారన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణిని కాపాడుకుంటాం అని కెటిఆర్ పునరుద్ఘాటించారు.

# కొత్తగూడెంలో రూ. 124 కోట్లతో త్రాగునీటి పథకం పనులు

## భద్రాది కొత్తగూడెం జిల్లా పర్యటనలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




ఖమ్మం/ హైదరాబాద్ ప్రజావినికిడి:

ఖమ్మం జిల్లా ప్రజలు అదృష్టవంతులు.. పిలిస్తే పలికే నాయకులు ఇక్కడ ఉన్నారు.

తెలంగాణ ఉద్యమంలో సోదరులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుగారు, సిపిఐ పార్టీ అత్యంత క్రియాశీలంగా ఉద్యమించిన విషయం మనందరికి తెలిసిందే. కొత్తగూడెంలో రూ. 124 కోట్లతో త్రాగునీటి పథకం పనులు ప్రారంభించడం సంతోషంగా ఉంది. అంతేకాదు.. కొత్తగూడెం పట్టణానికి రూ. 4 కోట్ల డిఎండిఎంఎఫ్టీ నిధులతో డ్రైనేజీ పనులను ప్రారంభించడం ఆనందం కలిగిస్తుంది.

మొన్ననే నితిని గడ్కరీ గారిని కలిసి.. రాష్ట్రానికి సేతుబంధు పథకం క్రింద రూ. 148 కోట్ల విలువ చేసే 12 ఆర్వోబీలు కావాలని కోరడం జరిగింది. అందులో ఒకటి మన కొత్తగూడెం జిల్లాలో ఉండటం సంతోషం కలిగిస్తుంది.

తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధిలో సహచర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావుగారు విశేష కృషి చేశారు. మచ్చ లేని నాయకుడు.. అజాత శత్రువు మన తుమ్మల నాగేశ్వర్ రావు.

నిన్ననే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలిసి హైదరాబాద్-విజయవాడ (ఎన్.హెచ్-65) ని 6 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది. గతంలో పనులు చేయకుండా ఆలస్యం చేసిన కాంట్రాక్టును ఫోర్ క్లోస్ చేసి కొత్త టెండర్లు పిలవాలని వారు అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇది పూర్తయితే రెండు గంటల్లో విజయవాడ చేరుకోవచ్చు.

హైదరాబాద్ మల్కాపూర్ వరకు రూ. 600 కోట్ల రోడ్డు పనులను ఎంపీగా ఉండి చేయించాను. ఆరు నెలల్లో పనులు పూర్తవుతాయి. కోదాడ నుంచి విజయవాడ వరకు 6 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు ప్రారంభించాలని నితిన్ గడ్కరీ ఆదేశించారు. ఆయన ఆదేశాలు ఇచ్చారు. సెప్టెంబర్ లో పనులు. వచ్చే నెలలో టెండర్లు పిలిచి సెప్టెంబర్ లో పనులు ప్రారంభిస్తాం.

శ్రీరామ రోడ్డుగా పిలిచే.. నేషనల్ హైవే - 930పి. ఔటర్ రింగ్ రోడ్డు.. గౌరెల్లి నుంచి వయా పోచంపల్లి, వలిగొండ, తిరుమలగిరి, మహబూబాబాద్, కొత్తగూడెం,భద్రాచలం వరకు 63 కి.మీ. ప్యాకెజీ పనులు నడుస్తున్నాయి. దానిని రూ.2,200 కోట్ల పనులను నేనే మంజూరీ చేయించా. పనులు నడుస్తున్నయి. ఇప్పటికే నేను ఎంపీగా ఉండి రూ. 600 కోట్ల నిధులతో హైదరాబాద్-మల్లాపూర్ రోడ్డును మంజూరీ చేయించా.. ఇప్పటికే రామోజీ ఫిల్మ్ సిటీ వరకు పనులు పూర్తయ్యాయి.. మరో ఆరు నెలల్లో పనులను పూర్తి చేస్తాం.

నిన్నరాత్రి సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ పనులు ప్రారంభించారు. మా నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎస్.ఎల్.బీ.సీ పనులను గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి మంజూరీ చేయించా. ఇప్పుడు పనులు ప్రారంభం అవుతున్నాయి. ఇవేకాదు.. నాకు తెలిసిన ఒక డాక్టర్ కొత్తగూడెం ప్రసూతి దవాఖానాలో గత ప్రభుత్వం ఏసీలు పెట్టించకపోవడంతో ఎందరో తల్లులు, చిన్నారులు ఎండలకు ఇబ్బందులు పడుతున్నారని చెప్తే.. వెంటనే ప్రతీక్ ఫౌండేషన్ నుంచి 20 ఏసీలను ఫిట్ చేయించా.




ప్రజలు అడిగిన ప్రతీ పనిని చేస్తాం.. సహచర మంత్రులు చెప్పిన ప్రతీ రోడ్లను మంజూరీ చేస్తాం.. పనులు పూర్తి చేస్తాం.

శ్రీసీతారామచంద్రస్వామి పాదాల చెంత ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభిస్తాం.

వచ్చే ఐదేళ్లలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. ప్రజలు ఆశించిన పాలన అందిస్తుంది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలపట్ల గురతర బాధ్యత ఉంది. విమర్శలు చేసే వ్యక్తులను పట్టించుకోం.. మాకు ప్రజాసంక్షేమమే ముఖ్యం.. ఖమ్మం, మహబూబాబాద్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బంపర్ మెజార్టీలు ఇచ్చి గెలిపించారు. ఈ రెండు జిల్లాలను సస్యశ్యామలం చేస్తాం.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# రాజీపడని శిఖరం రామోజీ

## రామోజీరావు సంస్మరణ సభలో సీఎం చంద్రబాబు



**విలువలతో పత్రికను నడిపిన అక్షర యోధుడు.**

**- రామోజీకి భారతరత్న ఇవ్వాలి**

**-వేధింపులకు, బెదిరింపులకు భయపడకుండా మీడియాను నడిపారు.**

**-అమరావతిలో ఒక రహదారికి రామోజీ మార్గం అని, విశాఖలో చిత్రనగరికి రామోజీ పేరు పెడతాం.**



**అమరావతి,ప్రజావినికిడి:**

వ్యాపార రంగంలోనూ ప్రజాహితాన్ని చూసిన ఏకైక వ్యక్తి రామోజీరావు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. సమాజం కోసం ఆలోచించి వ్యాపార, సినీ, సేవా, పత్రికారంగంలో రామోజీరావు తనకుతానే సాటిగా నిలిచారన్నారు. విలువలతో పత్రికను నడిపిన అక్షర యోధులు రామోజీరావు అని అన్నారు. కానురులోని అనుమోలు గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రామోజీరావు సంస్మరణ సభకు తన సతీమణి భువనేశ్వరితో కలిసి సీఎం చంద్రబాబు గురువారం హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రామోజీరావు ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ఈ సమాజానికి ఎంతో మేలు చేసిన రామోజీరావుకు ఏ విధంగా కృతజ్ఞత చెప్పగలుగుతామనడానికి నివాళులర్పించడమే మార్గం. ఆయనలోని స్ఫూర్తిని మనమంతా గుర్తుపెట్టుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. సాధారణ కుటుంబంలో పుట్టి అచెంచలమైన వ్యక్తిగా ఏ విధంగా ఎదుగుతారనడానికి రామోజీ ఒక ఉదాహరణ. ఒకే ఒక ఎన్టీఆర్ ఉంటారు...ఒకే ఒక రామోజీరావు ఉంటారు. ఆ ఇద్దరినీ జీవితంలో ఎవరూ అధికమించలేరు. రామోజీ అసాధారాణ శక్తి...వ్యక్తి కాదు..ఒక వ్యవస్థ. రామోజీరావు వ్యవస్థలను నిర్మించారు. ఆయన ఏ రంగాన్ని తీసుకున్నా నెంబర్-1గా నిలబెట్టారు. ఏం చేపట్టినా ఉన్నతస్థాయిలో ఆలోచించారు. పద్ధతి ప్రకారం నిజాయితీగా పని చేశారు. ప్రజాస్వామ్యం కోసం యోధునిలా పోరాటం చేశారు. మీడియా రంగంలో చేసిన కృషికి అనేక అవార్డులు వచ్చాయి. కేంద్రం కూడా పద్మవిభూషణ్ ఇచ్చి గౌరవించింది. రామోజీ సమాజానికి చేసిన సేవకు ఆ అవార్డులు వచ్చాయి." అని సీఎం చంద్రబాబు అన్నారు. "1962లో మార్గదర్శి చిట్ ఫండ్ స్థాపించారు. అంతకముందు...తర్వాత అనేక చిట్ ఫండ్ సంస్థలు వచ్చాయి...కానీ మార్గదర్శి నేటికీ మార్గదర్శిగానే ఉంది. గత ప్రభుత్వాలు మార్గదర్శిపై ఎన్ని కుట్రలు చేసినా ఆ సంస్థపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టలేకపోయారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా మార్గదర్శిలో పెట్టుబడి పెట్టిన వారు ఆయనతో ఉన్నారంటే అది రామోజీ పట్ల ఉన్న విశ్వాసం, విశ్వసనీయత. 1969లో అన్నదాత మ్యాగ్ జైన్ తెచ్చి రైతులకు ఎనలేసి సేవలు చేశారు. 1974 ఆగస్టు 10న ఈనాడు దినపత్రికను విశాఖలో స్థాపించారు. 5 దశాబ్దాలుగా ఈనాడు పత్రిక ప్రజాచైతన్యం కోసం పని చేస్తోంది. 22 జిల్లా ఎడిషన్లు ప్రవేశపెట్టి వినూత్నమైన ఆలోచనతో ప్రజాసమస్యలను ఎండగట్టారు. రాజకీయాల్లో ఉన్న మేము ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపైన పోరాటం చేస్తాం...అధికారంలో ఉంటే సమస్యలు పరిష్కారం చేస్తాం. కానీ రామోజీ పత్రికా రంగంలో ఉండి ప్రజాసమస్యలుపై నిరంతరం పోరాడారు. 40 ఏళ్లుగా ఈనాడు నెంబర్-1గా ఉందంటే దాని వెనక రామోజీ కార్యదీక్షత, కృషి ఉన్నాయి. కొన్ని వందల మంది జర్నలిస్టులను, నటీనటులను, గాయకులను, కళాకారులను తయారు చేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఒకేసారి 7 ఛానెల్స్ పెట్టి జయప్రదం చేశారు." అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "హైదరాబాద్ వెళ్లిన ఎవరైనా రామోజీ ఫిల్మ్ సిటీ చూడకుండా తిరిగొచ్చే పరిస్థితి లేదంటే అందులో ఆయన పడ్డ కష్టం ఉంది. విపత్తులు వచ్చినప్పుడు సేవాభావంతో రామోజీ ముందుకెళ్లారు. తుఫాన్లు వస్తే మన తెలుగురాష్ట్రాలైనా, ఇతర రాష్ట్రాలైనా సేవలందించారు. పెదపారుపూడి, తెలంగాణలోని నాగన్ పల్లి గ్రామాలను దత్తత తీసుకుని రూ.25 కోట్లతో అభివృద్ధి చేశారు. కోవిడ్ సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.20 కోట్లు ఖర్చు చేసి ప్రజలకు సేవలందించారు. 40 ఏళ్లుగా నేను రామోజీని దగ్గరుండి చూశాను...ఆయనలో భయం లేదు. పోరాటం ఆయన జీవితంలో భాగం. ఏ విషయంలోనైనా రాజీలేకుండా పోరాటం చేశారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ నెంబర్-1గా ఎలా ఉంటారో...తెలుగువారికి సేవలందించిన వ్యక్తిగా రామోజీని కూడా తెలుగు జాతి శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు. "ఈ రోజుల్లో రేటింగ్ లు కోసం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వద్దకెళ్లి పనులు చేసుకుంటున్నారు. నాకు ఒక పని చెయ్యి, చెప్పిన వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వు, మంత్రి పదవి ఇవ్వు అని అడగలేదంటే అదీ రామోజీ నీతినిజాయితీ. ప్రజాస్వామ్యం అపహాస్యం అయినప్పుడు తన వంతుగా వచ్చి పోరాడారు. చాలా మంది పదువులుంటేనే సేవ చేస్తామనుంకుంటారు..కానీ రామోజీ తనకు కావాల్సింది పదవులు కాదు ప్రజా చైతన్యంతో ప్రజలకు మేలైన సేవలందిస్తానని నిరూపించారు. 1982 వరకు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం లేదు...ప్రత్నామ్నాయం కోసం ఆలోచించి పార్టీ పెట్టిన 9 నెలల్లో ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారంటే అందులో ప్రముఖ పాత్ర రామోజీరావుది ఉంది. ఆగస్టు సంక్షోభం వస్తే ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం రాజీలేని పోరాటం చేశారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు స్వేచ్ఛ ఉంటుంది. ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియా రంగం ప్రజాస్వామ్యానికి పిల్లర్ లాగా ఉంటుంది. ఈనాడు పత్రికలో వార్తకు ఒకసారి ఉల్లంఘన కింద నోటీసులు ఇస్తే సుప్రీంకోర్టులో కూడా పోరాడి నిలబడ్డారు." అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "మార్గదర్శిపైనా అనేక కేసులు పెట్టారు...ఆయన్ను రకరకాలుగా హింసించారు. నేను ప్రజల కోసం పోరాడుతున్నా...సంపాదించిన ఆస్తులన్నీ పోయినా పర్వాలేదని రాజీపడకుండా పోరాడారు. 86 ఏళ్ల వయసులో బెడ్ పై ఉన్నా ప్రజలకు న్యాయం జరగాలని కోరుకున్నారు. నేను ఆయన్ను చూసి నేర్చుకునేది ఒకటే...వినూత్నంగా సైబరాబాద్ నిర్మించి అభివృద్ధి చేశాను. హైదరాబాద్ అభివృద్ధిలో రామోజీ స్ఫూర్తి, ఆలోచనలు ఉన్నాయి. విభజన అనంతరం ఏపీ రాజధానికి ఏ పేరు పెడితే బాగుంటుదని నేను ఆలోచిస్తే ఎంతో పరిశోధన చేసి అమరావతి పేరు పెట్టాలని నాకు సూచించారు. ప్రపంచమంతా అమరావతి అని మారుమోగింది. నూటికి నూరు శాతం ప్రజలు ఆమోదించిన నగరం అమరావతి. గత 5 ఏళ్లు అమరావతి ఇబ్బంది పడినా...మళ్లీ అమరావతి దశ దిశ మారుతుంది...తెలుగుజాతి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతుంది. రామోజీ ఎవరినీ ఆయన వద్దకు పిలవరు...తన వద్దకు ఎవరైనా రావాలని కోరుకోరు. వస్తే గౌరవంగా మాట్లాడి...ఉన్నది ఉన్నట్లు చెప్తారు. కొన్ని పత్రికలు ఉన్నాయి...వేరే పార్టీలకు సంబంధించిన వార్తలు ప్రచురించవు...కానీ రామోజీరావు మాత్రం ప్రతి పార్టీకి, నాయకుడి సంఖ్యాబలాన్ని బట్టి ప్రాధాన్యం ఇచ్చారు. ఆయన అభిప్రాయాలను ఎడిటోరియల్ పేజీలో మాత్రమే రాశారు. నా పాలనపైనా ఎన్నో వార్తలు రాశారు. కానీ ఆయన ఒకే మాట అన్నారు...నేను పత్రికా రంగంలో ఉన్నాను...నన్ను ఎన్నిసార్లు కలిసినా నా స్వేచ్ఛకు భంగం కలగకూడదు..మిమ్మల్ని నేను ఏమీ అడగను...నన్ను మీరు ఏమీ అడగొద్దు అని చెప్పి విలువల కోసం బతికారు. పని చేస్తూ కూడా చనిపోవాలని కోరుకున్నారు. నిరంతరం పని చేయాలన్నది ఆయన ఆలోచన. ఈ ఆలోచన కొంత మంది మాత్రమే చేయగలుగుతారు. చనిపోయినప్పుడు కూడా ఎక్కడ అంత్యక్రియలు చేయాలో ముందుగానే నిర్ణయించుకున్నారు." అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. "తెలుగు భాష అంటే రామోజీకి ఎనలేని అభిమానం...తెలుగుజాతి అంటే ఎనలేని ఆప్యాయత. తెలుగు జాతి, మనదేశం ఎప్పుడూ బాగుండాలని, విలువలతో కూడిన సమాజం ఉండాలని రామోజీ కోరుకున్నారు. తెలుగు ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నా...రామోజీ వారసత్వం కొనసాగించాలి. కిరణ్, వారి కుటుంబ సభ్యులను కూడా కోరుతున్నా...రామోజీ, ఆయన స్థాపించిన వ్యవస్థ 10 కోట్ల మంది ప్రజల ఆస్తి. రామోజీ స్థాపించిన వ్యవస్థలను భావితరాలకు అందించాలి. తెలుగుజాతిలో ఆయన స్ఫూర్తి ఉండాలి. ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని మనమంతా ఎప్పటి నుండో అడుగుతున్నాం...రామోజీరావుకు కూడా భారతరత్న అడగడం మనందరి బాధ్యత. ఎన్టీఆర్, రామోజీరావు ఇద్దరూ ఇద్దరే." అని సీఎం చంద్రబాబు అన్నారు. "అమరావతి...రాజధానికి ఆ పేరు పెట్టాలని నాకు సలహా ఇచ్చారు. అందుకే ఆయన గుర్తుండేలా అమరావతిలో రామోజీ విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటు చేస్తాం. రాజధానిలో ఏదైనా ఒక రహదారికి రామోజీరావు మార్గం అని పేరు పెడతాం. విశాఖలో ఆయన జీవితాన్ని ప్రారంభించి, పేపరు స్థాపించినందున చిత్రనగరికి రామోజీ చిత్రనగరిగా పేరు పెడతాం. ఎంతోమంది పుడతారు..చనిపోతారు..కొంతమంది మాత్రమే చరిత్రలో నిలుస్తారు. రామోజీరావు లాంటి వారే చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు. ఆయన సంస్మరణ సభ నిర్వహించడం నా అదృష్టం. రామోజీరావుకు తగిన గుర్తింపు ఇస్తాం. రామోజీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా." అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

## అమరావతి నిర్మాణానికి రూ.10 కోట్లు విరాళం ప్రకటించిన రామోజీ రావు కుమారుడు

అమరావతి రాజధాని నిర్మాణానికి ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, తెలుగు మీడియా దిగ్గజం దివంగత రామోజీరావు కుమారుడు కిరణ్ భారీ విరాళం ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి తన వంతుగా రూ.10 కోట్లు విరాళం ఇస్తున్నట్లు కిరణ్ అనౌన్స్ చేశారు. గురువారం విజయవాడలోని కానూరు అనుమోలు గార్డెన్స్‌లో రామోజీ రావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభ వేదికగా అమరావతికి కిరణ్ విరాళం ప్రకటించారు. కాగా, వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యం కారణంగా ఇటీవల రామోజీ రావు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రామోజీ రావు కుటుంబ సభ్యులు గురువారం విజయవాడలో సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ చీఫ్, సీఎం చంద్రబాబు, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, డైరెక్టర్ రాజమౌళి, సంగీత దర్శకుడు కీరవాణి, సీనియర్ హీరోయిన్స్ జయప్రధ, జయసుధ తదితరులు హాజరయ్యారు.

---

# 'సీతారామ' ట్రయల్ రన్ విజయవంతం

## గోదావరి వద్ద మంత్రి తుమ్మల పూజలు

**ఖమ్మం,జూన్ 27 ప్రజావినికిడి:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా కలల ప్రాజెక్టు సీతారామా ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధమవుతోంది.గురువారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయ్యింది. ప్రాజెక్టులోని మొదటి పంపు నుంచి గోదావరి జలాలను ట్రయల్ రన్‌లో విడిచి పెట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రయల్ రన్ సక్సెస్ అయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులతో కలిసి మోటార్ల ట్రయల్ రన్‌ను పర్యవేక్షించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో మంత్రి తుమ్మల హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 నాటికి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసి ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు తగ్గట్టుగానే ముందస్తుగా ట్రయల్ నిర్వహించింది. ఈ మేరకు మంత్రి తుమ్మల సమక్షంలో ట్రయల్ రన్ జరిగింది.ఉమ్మడి ఖమ్మంలోని సుమారు పది లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ఉద్దేశించి అశ్వాపురంలో సీతారామ ప్రాజెక్ట్‌ను మంత్రి తుమ్మల లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు దాదాపు పూరత్యింది. దీనికి సంబంధించిన ట్రయల్ రన్‌ను గురువారం



చేపట్టారు. మొదటి పంపు నుంచి గోదావరి నీళ్లు ఎగసి పడుతుంటే మంత్రులు, ప్రజాప్రతినిధులు సామాన్య ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఆనందంతో ఉబ్బితబ్బిబ్బైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భూమాతకు ప్రణమిల్లారు. ఎన్నో ఏళ్ల ప్రజల కల నెరవేరే సమయం ఆసన్నమైందన్న మంత్రులు వీలైనంత త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. తన చివరి కోరిక ఖమ్మం జిల్లా ప్రజలకు గోదావరి జలాలు అందివ్వడమేనని అది నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రాజెక్టులో భాగమైన ఇంజనీర్లకు, భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. 2004 కంటే ముందే దీనికి ప్రతిపాదనలు సిద్ధమైన రూపుదాల్చలేదు. 2016 ఫిబ్రవరి 16న కేసీఆర్ సీఎం హోదాలో శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ హయాంలో పనులు పూర్తి అయ్యాయి. గత కేసీఆర్ ప్రభుత్వంలో 17 వేల కోట్ల అంచనాతో ప్రతిష్టాత్మకం గా సీతారామ ప్రాజెక్టు



చేపట్టారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ ట్రయల్‌రన్‌లో పాల్గొని అధికారులతో కలసి పంప్ హౌస్ మోటార్ల పనితీరును వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు.పంప్‌హౌస్ వద్ద గోదావరికి మంత్రి పూజలు చేశారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులను అభినందించారు. ఈ ప్రాజెక్ట్‌తో ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలోని 10 లక్షల ఎకరాలకు సాగు నీరు అందనున్నది.

---

# జేటీసీపై దాడి ఎఫెక్ట్.. పెన్ డౌన్‌కు పిలుపునిచ్చిన ట్రాన్స్‌పోర్టు డిపార్ట్మెంట్

**హైదరాబాద్ ప్రజావినికిడి:**



రవాణాశాఖ ఉద్యోగులు శుక్రవారం పెన్ డౌన్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆటో రిక్షా యూనియన్ నాయకుడు అమానుల్లా ఖాన్ గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ రమేష్ చాంబర్‌లోకి చొరబడి ఆయనపై భౌతిక దాడి చేసిన దాడిచేసినట్లు ఉద్యోగులు తెలిపారు.గాయపడిన రమేష్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. జేటీసీపై దాడిని రవాణాశాఖ ఉద్యోగులు తీవ్రంగా ఖండించారు. స్టేట్ ట్రాన్స్ పోర్టు అథారిటీ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు. దాడిచేసిన అమానుల్లాఖాన్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఛాంబర్‌లో జేటీసీపై దాడిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రవాణాశాఖ ఉద్యోగులు పెన్ డౌన్‌కు పిలుపు నిచ్చారు. నిరసనలకు ఉద్యోగ సంఘాలు పిలుపు నిచ్చాయి.

తెలంగాణ గ్రూప్-1 ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. జేటీసీపై దాడి హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడిచేస్తున్నవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జేటీసీపై దాడి చేసిన ఆటో డ్రైవర్ అమానుల్లాఖాన్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం రవాణాశాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. గతంలోనూ అధికారులపై అమనుల్లాఖాన్ దాడిచేసినట్లు ఉద్యోగులు తెలిపారు. ఆర్టీఓ మానిక్ ప్రభు, వెంకటేశ్వర్లుపై కూడా దౌర్జన్యం చేయడంతో ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసినట్లు వివరించారు. ప్రభుత్వం అతనిపై చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రూప్-1 ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హన్మంతు నాయక్, రవాణా శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీనివాస రెడ్డి, రామకృష్ణ, అరుణేంద్ర ప్రసాద్, ఎంజులా రెడ్డి, శ్రీనివాస్ తదితరులు తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక





# ఆయుష్మాన్ ఖురానాతో రొమాన్స్ చేయనున్న రష్మిక మందన్నా?

టాలీవుడ్‌లో ప్రస్తుతం స్టార్ హీరోయిన్ ఎవరంటే వెంటనే గుర్తొచ్చేది రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ నేషనల్ క్రష్ అల్లు అర్జున్ 'పుష్ప 2: ది రూల్' సినిమాతో పాటు 'రెయిన్ బో', 'ది గర్ల్ ఫ్రెండ్', 'చావా' వంటి సినిమాలతో దూసుకుపోతుంది. అయితే తాజాగా ఈ భామ మరో కొత్త ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా ఆమె బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానాతో నటించేందుకు రెడీ అయినట్లు సమాచారం. బాలీవుడ్ స్టార్ నిర్మాత దినేష్ విజన్ 'స్త్రీ', 'భేడియా', 'ముంజ్యా' లాంటి చిత్రాలతో మంచి విజయాలను అందుకున్నాడు. అయితే తాజాగా దినేష్ తాజాగా ఆయుష్మాన్ ఖురానాతో ఒక సినిమా చేయబోతున్నాడు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇప్పటికే ఆయుష్మాన్ ఖురానాతో చర్చలు జరుపగా ఆయుష్మాన్ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు ఆదిత్య సత్పోదర్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈ సినిమాకు 'వాంపైర్స్ ఆఫ్ విజయ్‌నగర్' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఇక ఈ సినిమా కోసమే కథానాయికగా రష్మిక మందన్నా తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# జలకన్యలా జాన్వీ కపూర్

పారిస్: జాన్వీకపూర్ తన ఇన్‌స్టాలో కొత్త ఫోటోలను పోస్టు చేసింది. ప్యారిస్ హాట్ కౌటర్ వీక్‌లో భాగంగా జరిగిన ఫ్యాషన్ షోలో ఆమె పాల్గొన్నది. ఆ షోలో జరిగిన క్యాట్‌వాక్‌లో దేవర నటి స్పెషల్‌గా కనిపించింది. మిస్టర్ అండ్ మిస్సెస్ మహిలో నటించిన ఆ బాలీవుడ్ భామ.. మత్స్యకన్య లాంటి డ్రెస్సులో హొయలు పలికింది. ప్యారిస్ ఫ్యాషన్ షోకు వెళ్లిన ఆమె.. అక్కడ దిగిన రకరకాల ఫోటోలను తన ఇన్‌స్టాలో పోస్టు చేసింది. హొటల్ రూమ్ బాల్కనీలో కూర్చున్న ఫోటోను కూడా జాన్వీ పోస్టు చేసింది. బ్లాక్ డ్రెస్సులో జలకన్య తరహాలో ర్యాంప్‌పై నడస్తున్న ఫోటోను కూడా రిలీజ్ చేసిందామె. ఫ్యాషన్ షోకు రెఢీ అవుతున్న సమయంలో దిగిన డ్రెస్సింగ్, మేకప్ ఫోటోలను కూడా తన సోషల్ మీడియా పోస్టులో పెట్టిందామె. ఓ పసందమైన పారిస్ వంటకాన్ని తింటున్న ఫోటో కూడా ఆమె పోస్టులో ఉన్నది. ఆమె డిజైనర్ రాహుల్ మిశ్రాతో కూడా దిగిన ఫోటోను దఢక్ నటి తన ఇన్‌స్టాలో పెట్టింది. పువ్వుల గౌన్ వేసుకుని ఫ్రాన్స్ నగరంలో తిరుగుతూ.. అక్కడ చాక్లెట్ తింటున్న ఫోటోను కూడా జాన్వీ రిలీజ్ చేసింది.



# బుల్లెట్ రాక్‌స్టార్‌లా..

నభా నటేష్.. నన్ను దోచుకుందువటే..తో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. ఇస్మార్ట్ శంకర్‌తో గుర్తింపు తెచ్చుకున్నారు. డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ తో సూపర్ హిట్ అందుకుంది నభా నటేష్. ఈ లో తన అందంతో ఆకట్టుకుంది. ఈ లో నభా నటేష్ తన గ్లామర్ తో హైలైట్ గా నిలిచింది. తర్వాత కొన్ని ల్లో నటించినా.. అవి అంతగా వర్కవుట్ అవ్వలేదు. ఏంటమ్మా గ్యాప్ ఇచ్చావ్..! ఇండస్ట్రీలో కొందరు హీరోయిన్లకు ఎదురవుతున్న ప్రశ్న ఇది. ఇవ్వలా వచ్చింది.. వాళ్లు చెప్తున్న సమాధానం ఇది. మరి గ్యాప్ ఇచ్చిన హీరోయిన్.? మళ్లీ ఇన్నాళ్ల తర్వాత ఏ లతో రీ ఎంట్రీ ఇస్తున్నారు..? కొందరు హీరోయిన్లకు అందం ఉంటుంది కానీ అదృష్టం మాత్రం ఉండదు. అందుకే ఎన్ని లు చేసినా.. మీడియం రేంజ్‌లోనే ఆగిపోతుంటారు పాపం. ఆ లిస్టులో నభా నటేష్ కూడా ఉంటారు. నన్ను దోచుకుందువటే.. తో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. ఇస్మార్ట్ శంకర్‌తో గుర్తింపు తెచ్చుకున్నారు. డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ తో సూపర్ హిట్ అందుకుంది నభా నటేష్.. ఈలో తన అందంతో ఆకట్టుకుంది. ఈ లో నభా నటేష్ తన గ్లామర్ తో హైలైట్ గా నిలిచింది. తర్వాత కొన్ని ల్లో నటించినా.. అవి అంతగా వర్కవుట్ అవ్వలేదు. మూడేళ్ల కింద యాక్సిడెంట్ అవ్వడంతో.. లకు బ్రేక్ ఇచ్చారు నభా నటేష్. మళ్లీ ఇన్నేళ్ళ తర్వాత వరస లకు సైన్ చేస్తున్నారు నభా. ఈ మధ్యే నిఖిల్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్ స్వయంభులో హీరోయిన్‌గా సెలెక్ట్ అయ్యారు.. సెట్స్‌లో కూడా జాయిన్ అయ్యారు నభా నటేష్. ఓ వైపు ఈ లో నటిస్తూనే.. మరోవైపు సోషల్ మీడియాలో గ్లామర్ డోస్ పెంచేస్తున్నారు ఈ బ్యూటీ.



# అందం ఈ కోమలి సొంతం

సాయి ధన్షిక ఒక భారతీయ నటి, ఆమె ప్రధానంగా తమిళ లలో కనిపిస్తుంది మరియు కొన్ని తెలుగు చిత్రాలకు ఫోన్ చేసింది. ఆమె కెరీర్‌లో సౌత్‌లో రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులను గెలుచుకుంది.తాజాగా సోషల్ మీడియా వేదికగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ఇవి కాస్త వైరల్ గా మారాయి.సాయి ధన్షిక ఒక భారతీయ నటి, ఆమె ప్రధానంగా తమిళ లలో కనిపిస్తుంది మరియు కొన్ని తెలుగు చిత్రాలకు ఫోన్ చేసింది. ఆమె కెరీర్‌లో సౌత్‌లో రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులను గెలుచుకుంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ఇవి కాస్త వైరల్ గా మారాయి. 20 నవంబర్ 1989న తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ నగరమైన తంజావూరులో జన్మించింది వయ్యారి భామ సాయి ధన్షిక. ఎక్కువగా తమిళంలో నటిస్తుంది ఈ వయ్యారి భామ. 2006లో తమిళ చిత్రం మనతోడు మజాయికాలంతో చలనచిత్ర అరంగేట్రం చేసింది. అదే ఏడాది మరంతన్ మీమరంతన్, తిరుడి చిత్రాల్లో కనిపించింది. ఈ మూడు చిత్రాల్లో మరీనా అనే పేరుతో గుర్తింపు పొందింది. 2009లో కెంపా అనే కన్నడా యాక్షన్ డ్రామా తో శాండల్ వుడ్ ప్రేక్షకులను పరిచయం అయింది ఈ ముద్దుగుమ్మ. తమిళంలో ఎన్నో హిట్ ల్లో నటించినప్పటికీ కబాలి లో రజినీకాంత్ కూతురు పాత్రతో తెలుగులో కూడా పేరు తెచ్చుకుంది. 2017లో ప్రయోగాత్మక సంకలన చిత్రం సోలో లో దుల్కర్ సల్మాన్ సరసన కథానాయకిగా తొలిసారి మలయాళీ లో కనిపించింది. 2019లో ఉద్ఘర్ష అనే యాక్షన్ థ్రిల్లర్ చిత్రంలో కథానాయకిగా రెండోసరి కన్నడ చిత్రం చేసింది. తర్వాత కన్నడలో కనిపించలేదు. 2022లో కామెడీ ఎంటర్టైనర్ చిత్రం షికారులో ముఖ్య పాత్రలో నటించింది ఈ బ్యూటీ. ఇది ఈమెకు తొలి తెలుగు .

# 'బుజ్జి'లో ప్రభాస్ పెద్దమ్మ..
## ప్రసాద్ ఐమాక్స్ వద్ద సందడే సందడి!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కల్కి 2898 ఏడీ మూవీ.. రిలీజైన అన్ని సెంటర్లలో హిట్ టాక్ తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఆ సినిమా.. విజువల్స్, గ్రాఫిక్స్, అదిరిపోయే యాక్షన్ సీన్స్, ఎమోషన్స్ అలా అన్ని అంశాలతో సినీ ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రభాస్ ఫ్యాన్స్ అయితే.. రిపీట్ మోడ్ లో సినిమా చూసేందుకు సిద్ధమైపోయారు. తమ ఫేవరెట్ హీరోకు అంత పెద్ద హిట్ ఇచ్చినందుకు కొనియాడుతున్నారు.అయితే సినిమాలో ప్రభాస్ యూజ్ చేసిన వెహికల్ బుజ్జి గురించి అందరికీ తెలిసిందే. మూవీ రిలీజ్ అయిన కొద్ది రోజుల ముందు రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రభాస్.. రయ్ రయ్ అంటూ రైడ్ చేసుకుని వచ్చి రివీల్ చేశారు. ఆ తర్వాత ఆ వాహనాన్ని పలువురు ప్రముఖులు డ్రైవ్ చేసి సందడి చేశారు. ప్రమోషన్స్ లో భాగంగా దేశంలోని వివిధ నగరాల్లో తిప్పారు కల్కి మేకర్స్. ఇప్పుడు సినిమా రిలీజ్ సందర్భంగా హైదరాబాద్ తీసుకొచ్చేశారు.హైదరాబాద్ లోని ప్రముఖ ప్రసాద్ ఐమాక్స్ ముందు ఇప్పుడు బుజ్జి ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఫ్యాన్స్ సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. తాజాగా ప్రభాస్ పెద్దమ్మ, స్వర్గీయ కృష్ణంరాజు సతీమణి శ్యామల దేవి బుజ్జి వెహికల్ లో కూర్చుని ఫ్యాన్స్ లో జోష్ నింపారు. కెమెరాలను క్లిక్ మనిపించారు. అభిమానులకు అభివాదం చేశారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన పిక్స్ వైరల్ గా మారాయి. అయితే శ్యామల దేవి కల్కి రివ్యూ కూడా ఇచ్చారు.ప్రసాద్ ఐమాక్స్ లో సినిమాను వీక్షించిన ఆమె.. మీడియాతో మాట్లాడారు. ప్రభాస్ ఫ్యాన్స్ కు ఇది పెద్ద పండుగ అని తెలిపారు. 1000 పెద్ద పండుగలను కలిపితే కల్కి పండగ అని చెప్పారు. సినిమా హిట్ చేసిన ప్రతి ఒక్కరికీ, అందరి హీరోల అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. పవన్ కళ్యాణ్ అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. . అయితే సినిమాలో ప్రభాస్ తన కటౌట్ కు తగ్గ పాత్రలో ఒదిగిపోయారని నెటిజన్లు చెబుతున్నారు. అశ్వత్థామ పాత్రలో అమితాబ్ తో యాక్షన్ సీక్వెన్స్ లో డార్లింగ్ అదరగొట్టేశారని అంటున్నారు

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613